ప్రజల గొంతుకగా ఉంటా..

- రోడ్డు ప్రారంభంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎస్‌కాలనీ): ప్రజల తరపున గొంతు వినిపించేందుకు ఎప్పుడూ ముందుంటానని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. న్యూకాలనీలో రూ.1.58 కోట్లతో నిర్మించిన బి.టి.రోడ్డును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాపతినిధిగా ఉంటూ ప్రజల గొంతు వినిపించేందుకు ఎప్పుడూ ముందు ఉంటానని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిగిలిన పనులకు సంబంధించి టెండర్లు త్వరలో పిలుస్తున్నామని చెప్పారు. వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో సర్కులేషన్ ప్యాట్రన్ అమల్లో ఉన్న ఏకైక కార్పొరేషన్ మనదేనని చెప్పారు. నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నట్టు పేర్కొన్నారు. 20 ఏళ్ల క్రితం పట్టణానికి సంబంధించి ఏర్పాటు చేసిన గార్బేజీ యార్డు నిండుకుందని దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఆ సమస్యకు చెక్ చెప్పేందుకు రూ.19 కోట్లతో చెత్తను తొలగించే పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం పుప్పాలవారి వీధిలో 15.6 లక్షలతో, తుమ్మావీధిలో రూ.9.50 లక్షలతో, దండివీధిలో రూ. 16.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, ఎం.వి. పద్మావతి, గొండు కృష్ణమూర్తి, సాధు వైకుంఠరావు, చల్ల శ్రీను, వినయభూషణ్, అంబటి శ్రీను, చల్ల అలివేలుమంగ, మండవల్లి రవి, ఊన్న నాగరాజు, పైడి మహేశ్వరరావు, కోణార్క్ శ్రీను, అంధవరపు రమేష్ ఉన్నారు.



తుమ్మావీధిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

క్రికెట్ జట్టు ఎంపిక పూర్తి

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 7 నుంచి 16 తేదీ వరకు తమిళనాడులోని చెన్నైలో హిందుస్థాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యా సంస్థలో సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయం క్రికెట్ పోటీలు జరగనున్నాయి. విజయనగరం జేఎన్‌టీయూ ఎఫిలియేషన్ కళాశాలల తరపున హాజరయ్యే జట్టు ఎంపికను చిలకపాలెంలోని శ్రీశివానీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో శని, ఆదివారాల్లో ఎంపికలు నిర్వహించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలోని 16 కళాశాలల నుంచి 71 మంది క్రీడాకారులు పాల్గొనగా శనివారం 30 మందిని ఎంపిక చేశారు. ఆదివారం వీరిలో ఉత్తమ ప్రతిభ ఆధారంగా 15 మందిని తుది జట్టుకు ఎంపిక చేశారు. వీరు ఈ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూ విజయనగరం తరపున హాజరుకానున్నారు. సెలక్టర్లు డాక్టర్ పీఎస్‌వీ రమణ, ఎస్.లక్ష్మణమూర్తి, కమిటీ సభ్యులు ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు.

క్లుప్తంగా

పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆర్‌యూపీపీ సంఘ ప్రతినిధులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రామ్మోహనరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు కోరారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీ) సంఘం 2024 సంవత్సర క్యాలెండర్‌ను తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను విద్యార్థులకు చేరవేయడంలో ఉపాధ్యాయులు కీలక బాధ్యత వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండేపల్లి మల్లేసు, మహిళా కార్యదర్శి కనుమెట్ట పద్మావతి, ఎస్.వీరాస్వామి, టి.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, వి.రమణమూర్తి, రమణయ్య, సూర్యారావు, అరుణ, కాంచన, రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

సాక్షి విలేకరి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



దామోదర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: లావేరు మండల సాక్షి విలేకరి గిరిజా దామోదర్ కుటుంబాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లావేటిపాలెంలోని దామోదర్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దామోదర్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దామోదర్ పరిస్థితి తెలిసి చాలా బాధపడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం దామోదర రావు భార్య మాట్లాడుతూ.. నా భర్తకు సమాజంలో ఎలాంటి గౌరవం ఉందో, అదే గౌరవం తమ కుటుంబంపై కూడా ఉంచాలని ఎమ్మెల్యేను కోరారు. దామోదర్ సోదరులు శ్రీనివాసరావు, కోటేశ్వరరావుకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. పిల్లలు సుమంత్, వర్షిణిని చక్కగా చదివించాలని, అందుకు తగిన తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో మండల ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, లావేరు వైస్ సర్పంచ్ పైడి దామోదరరావు ఉన్నారు.

విజయగణపతికి ప్రత్యేక అలంకరణ



అలంకరణలో విజయగణపతి ఆలయం

శ్రీకాకుళం కల్చరల్: నూతన సంవత్సరం సందర్భంగా పాలకొండ రోడ్డులోని విజయగణపతి ఆలయాన్ని పూలు, విద్యుత్ బల్బులతో అలంకరించారు. స్వామిని కూడా ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు నగేష్‌శర్మ, శ్రీధర్ శర్మల ఆధ్వర్యంలో భక్తులకు అర్ధ రాత్రి ఒంటి గంట వరకు దర్శనాలకు ఏర్పాటు చేశారు.

ఆదిత్యుని సన్నిధిలో భక్తజనం

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం సందర్భంగా భక్తులు భారీగా దర్శించుకున్నారు. స్థానిక జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా ప్రముఖులు, భక్తులు తరలివచ్చి ఆదిత్యునికి మొక్కులు చెల్లించుకున్నారు. తలనీలాల మొక్కులను కొందరు చెల్లించుకోగా, మరికొందరు భక్తులు ఆరోగ్యం కోసం సూర్యనమస్కార పూజలు చేయించుకున్నారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనకాపల్లి జిల్లా న్యాయమూర్తి శివకిరణ్ దంపతులు ఆదిత్యున్ని తొలిసారిగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అర్చకులు ఇప్పిలి సాందీప్ శర్మ ఆలయ విశిష్టతను వివరించారు. కాగా వివిధ దర్శన టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.66,500, విరాళాల రూపంలో రూ.45,872, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.1.30 లక్షల ఆదాయం సమకూరినట్లు సూపరింటెండెంట్ తెలిపారు.



ఆదిత్యుని జ్ఞాపికను న్యాయమూర్తి శివకిరణ్‌కు అందజేస్తున్న కృష్ణమాచార్యులు

'నేనెవరు' అని ప్రశ్నించుకోవాలి

శ్రీకాకుళం కల్చరల్: ప్రతి ఒక్కరూ తనకు తానుగా నేనెవరో ప్రశ్నించి తెలుసుకోవాలని వక్త రంగడు ప్రసాదరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో రమణమహర్షి జయంతిని పురస్కరించుకొని నేనెవరు అనే అంశంపై ఆదివారం ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర శిష్యుడే గురువని రమణమహర్షి అనడానికి కారణమైన అంశాన్ని వివరించారు. రమణ మహర్షి అనుభవాలను విశదీకరించారు. ముందుగా వక్త ప్రసాదరావును మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.నారాయణమూర్తి, విశ్వేశ్వరరావు, మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, చంద్రరావు, బాబూరావు, అరుణ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



వక్త ప్రసాదరావును సత్కరిస్తున్న మందిరం సభ్యులు

అన్నివర్గాల అభ్యున్నతికి కృషి

- మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎస్‌కాలనీ): అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శిష్టకరణాల అభ్యున్నతికి తమవంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. నగరంలోని శ్రీచైతన్య ఈ–టెక్నో స్కూల్ గ్రౌండ్ (మహాలక్ష్మీనగర్)లో ఆదివారం ఏర్పాటు చేసిన శిష్టకరణ సంఘ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శిష్ట కరణాలను బీసీల్లో చేర్చేందుకు తానెంతో కృషి చేశానని గుర్తు చేశారు. ఓ కులం అభివృద్ధి చెందేందుకు సంఘ నాయకులతోపాటు ప్రతినిధులు ముందుకు రావాలన్నారు. అనంతరం మంత్రి ధర్మానను సంఘ ప్రతినిధులు సత్కరించారు. అలాగే కలెక్టర్ ఆఫీస్ (గెంజి వారి తోట)లో సొండి కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో కూడా మంత్రి పాల్గొన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, శిష్టకరణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు, బలివాడ మల్లేశ్వరరావు, సదాశివుని కృష్ణ, డబ్బీరు వాసుదేవరావు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, ఎల్.రమేష్, సొండి కులస్తులు నాయకులు షావుకారి నాగేశ్వరరావు, ఆర్.వి.ప్రసాద్, రేవతి ఉన్నారు.



శిష్టకరణ కుల పిక్నిక్‌లో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

బహుమతుల ప్రదానం

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రామంలో సమీప గ్రామాల పాఠశాల విద్యార్థులకు ఆదివారం విజయనగరం జిల్లాకు చెందిన సుపథ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థ పలు అంశాల్లో పోటీలను నిర్వహించింది. వ్యాస రచన, పద్య పఠనం, శ్లోకాల పఠనం, దేశ భక్తి గేయాలు పాడటం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం డైట్ ప్రిన్సిపాల్ తిరుమల చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం వల్ల విజ్ఞానం వృద్ధి చెందుతుందన్నారు. డైట్ వైస్ ప్రిన్సిపాల్ భారతి, సుపథ ప్రతినిధులు హరిశర్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

నాలుగు పశువుల లారీల సీజ్

ఎచ్చెర్ల క్యాంపస్: ఒడిశా వైపు అక్రమంగా తరలిస్తున్న నాలుగు పశువుల లారీలను ఎచ్చెర్ల పోలీస్‌లు సీజ్ చేశారు. శనివారం అర్ధ రాత్రి సమయంతో ఎస్సై వి.సత్యనారాణ, పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు. నాలుగు లారీల్లో 21 ఎద్దులు, 12 గేదెలు ఉన్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. పశువులను గోశాలలకు తరలించారు. వీటిని కబేళాలకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పశువులు అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టినట్లు ఎస్సై తెలిపారు.

వైఎస్సార్‌సీపీ మండల, క్లస్టర్ కమిటీల నియామకం

శ్రీకాకుళం (పీఎస్‌కాలనీ): శ్రీకాకుళం నియోకవర్గ వైఎస్సార్‌సీపీ మండల, క్లస్టర్ కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

శ్రీకాకుళం రూరల్ మండలం: అధ్యక్షుడుగా చిట్టి జనార్దనరావు, ఉపాధ్యక్షులుగా బాన్న నర్సింగరావు, మట్ట రాజారావు, ప్రధాన కార్యదర్శులుగా ఇనుముల జనార్దనరావు, దుడ్డు ముత్యాలనాయుడు, మూకళ్ల జయానంద్, ట్రెజరర్‌గా మూల కృష్ణవేణి, కార్యదర్శులుగా కోల ఆదినారాయణ, ముచ్చి జగదీష్, మైలపల్లి పోలీస్, పాగోటి గోపాలరావు, కనుగుల భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గేదెల సత్యవతి, బర్రి లక్ష్మణరావు, కంచరాన ఆదిలక్ష్మి, ప్రగడ గోపి, భారి రామారావు, ఇప్పలి అసిరినాయుడు, రంధి రాజారావు, అంబటి జగన్నాథం, కొవ్వాడ సూర్యనారాయణ, వారధి ఆదినారాయణ, ఎ.సాంబమూర్తిఆచారి, బమ్మిడి మురళి, ధర్మాన వేణుగోపాలరావు, యాగాటి శాంతకుమారి, కుర్మాన రాజు నియమితులయ్యారు.

గార మండలం: అధ్యక్షులుగా పీస గోవిందరాజులు, ఉపాధ్యక్షులుగా మైలపల్లి ఎర్రన్న, సుగులక్ష్మి నరసింహదేవి, ప్రధానకార్యదర్శులుగా పట్నాన కోటేశ్వరరావు, కోట రామారావు, ధర్మాన సూర్యనారాయణ, ట్రెజరర్‌గా మజ్జి రమణమూర్తి, కార్యదర్శులుగా గంగు రామారావు, బలగ రమణమ్మ, పుక్కళ్ల తాతారావు, గురువు అప్పలనాయుడు, ఈశ్వర ప్రభాకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పైల ఎర్రయ్య, ఇప్పిలి లక్ష్మి, సవడ రమణమ్మ, కన్నడ జ్యోతి, కంటిపాక చిట్టయ్య, పండి కన్నబాబు, గేదెల తిరుపతిరావు, కంచు రవి, చింతాడ అప్పారావు, పైల సూర్యనారాయణ, వంజల కృష్ణవేణి, సనపల కోటి, చల్ల లక్ష్మీనారాయణ, కుత్తుము బాలరాజు, కొయ్యాన రమణను నియమించారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజక వర్గంలోని ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాల వైఎస్సార్‌సీపీ మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ తాడేపల్లిలోని పార్టీ కార్యాలయం నుంచి ఆదివారం ప్రకటన విడుదైంది. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ ప్రకటన విడుదల చేశారు.

ఎచ్చెర్ల మండలం..

పార్టీ మండల అధ్యక్షుడిగా ముద్దాడ శంకర్, ఉపాధ్యక్షులుగా గురుగుబెల్లి నర్సింగరావు, బల్లాడ నాగిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా అల్లు సూర్యనారాయణ, ఎం.లక్ష్మణరావు, కొత్తకోట పూర్ణచంద్రరావు, ట్రెజరర్‌గా మజ్జి జగదీష్, కార్యదర్శులుగా డొంక అప్పలరాజు, సీరపు తిరుపతిరావు, కూన అప్పలనాయుడు, సుంకు రాజారావు, జరు గుళ్ల లక్ష్మి, ఎగ్జిక్యూటీవ్ సభ్యులగా బచ్చు మహేష్, పైడి నరసింగరావు, కునుకు కన్నప్పడు, అలుపన అసిరినాయుడు, సనపల సూరిబాబు, సీపాన ఎర్రంనాయుడు, జరు గుళ్ల పాపపారావు, కనుగుళ్ల సత్యారావు, వాసుపల్లి అప్పన్న, బోర సోమేష్‌రెడ్డి, మాడుగుల జగదీష్, వెంపల ఆదినారాయణ, పక్క వైకుంఠరావు, మైలపల్లి పాపారావు, అలికాన భాస్కరరావు నియమితులయ్యారు.

జి.సిగడాం మండలం..

పార్టీ మండల అధ్యక్షుడిగా బట్టుల సన్యాసిరావు, ఉపాధ్యక్షులుగా బాలి రమేష్, పేడాడ శ్రీరామ్మూర్తి, జనరల్ సెక్రటరీలుగా ఈసర్ల గోవిందరావు, వెల్లి సాయిరామ్, కింజరావు లక్ష్మి, ట్రెజరర్‌గా ముగ్గ శ్రీను, సెక్రటరీలుగా ఇజ్జు గోవిందరావు, మానం సత్యారావు, టంకాల సత్యనారాయణ, గుణుపూరు సూర్యనారాయణ, అలుగోలు శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా చిక్కాల ధర్మారావు, దేవిశెట్టి శ్రీనివాసరావు, కొట్ల జానకిరాం, కుమరావు శ్రీనివాసరావు, బైరి కృష్ణ, గిడిజాల సత్తిరాజు, బలగ త్రినాథ, పనస తులసి, బట్టుల చంద్రరావు, ఇప్పిలి త్రినాథరావు, ఆబోతుల విశ్వేశ్వరరావు, పాగిరి చిన్నప్పల నాయుడు, నేతల ఆదినారాయణ, దమరసింగి ఆదినారాయణ, ముల్లు వెంకటఅప్పల నాయుడులను నియమించారు.

లావేరు మండలం..

పార్టీ మండల అధ్యక్షుడిగా దన్నాన రాజినాయుడు, ఉపాధ్యక్షులుగా గొర్లె సూర్యప్రకాష్, కందివలస సూరిబాబు, జనరల్ సెక్రటరీలుగా దెసెట్టి తిరుమలరావు, రఘుమండల కృష్టారావు, కడిమింటి కుమారి, ట్రెజరర్‌గా మీసాల జగన్నాథం, సెక్రటరీలుగా తేనెల సురేష్‌కుమార్, గొర్లె ప్రభాకర్‌నాయుడు, ఇజ్జాడ వెంకటరమణ, బొంతు ఎర్రంనాయుడు, పెద్దనాయుని చిట్టిబాబు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా కోని పరసయ్య, పిసిని ఉపేంద్ర, బడిత రాంబాబు, మీసాల రాము నాయుడు, మీసాల వెంకటఅప్పలనాయుడు, చింతాడ రామదాసు, సెటికం వెంకటరమణ, దొండపాటి వాసు, కొల్లి రమణ, వాల్లె సూర్యనారాయణ, నాగం కనకరావు, జీరు నాగార్జునరెడ్డి, చిలకలపల్లి పరందామయ్య, ఆరంగి శ్రీరామ్మూర్తి, సెతికం రాంబాబును నియమించారు.

రణస్థలం మండల..

మండల అధ్యక్షుడిగా మహంతి పెద్దరామినాయుడు, ఉపాధ్యక్షులుగా బాకి సూర్యనారాయణ రెడ్డి, మైలపల్లి సత్యవతి, జనరల్ సెక్రటరీలుగా బవిశెట్టి నారాయణప్పారావు, కెల్లా వెంకటలక్ష్మి, ఇడదాసుల లక్ష్మి, ట్రెజరర్‌గా పల్లె లక్ష్మణరావు, సెక్రటరీలుగా మైలపల్లి అప్పలరాముడు, కలిశెట్టి గాయత్రి, ఎర్రబోలు నాగరాజు, కొనతాల బంగారమ్మ, తోట అప్పన్న, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా రెడ్డి సునీత, ఆకుల గోపి, చందక రమణ, కుప్పిలి పైడిరాజు, గొర్లె లక్ష్మి, లంక అసిరమ్మ, అల్ల కామప్పడురెడ్డి, పట్నాన అప్పన్న రెడ్డి, కొమర నిలేఖరి, బోర సత్యం, కొయ్య అంకమ్మ, మీసాల దాలినాయుడు, మహదాసు దేవి, మిద్రాన వెంకటరత్నం, కొంపెల్ల అప్పారావును నియమించారు.